మగును శేషుడు దైవమిం దలరుపొదల
ధర్పణోరగబంధము ల్దగుముకుంద.

వైష్ణవ హస్తము.

చ. అమరు బతాక హస్తయుగమందలి బొట్టనవ్రేళ్లు యుక్తభా
వముతగ గూర్చిబట్టినను వైష్ణవహస్తము దైవమిందిరా
రమణుడు నిందుబృందము విరావముమందము క్రందు చక్రవా
కముకవదంపతిత్వ మొగికాంచువిధంబును జెల్లుమాధవా.

కపోతహస్తము.

చ. తనరినయంజలిన్ తుదమొదళ్లువడిన్ కదిలించియంతరం
బునవిరళంబు జేయగ కపోతముదైవము చిత్రసేనుడిం
దొనరుపను ల్సతీపురుష యుక్తము పోకయ నంటిపువ్వు ప్రమొ
కును చలినారికేళమతి గోప్యమునున్ విలసిల్లు శ్రీహరీ.

కర్కటహస్తము.

చ. అరుదుగ పూర్ణనాభ యుగళాంగుళిరంధ్రము నందునిన్ని వ్రే
ళ్లిరవుగగూర్ప కర్కటక మిందుకు దైవము వాసుదేవుడీ
కరము విలాస జృంభణలు కర్కటకంబును చింతవిగ్రహా
కరమును శంఖుబూన నెటి కల్విరువన్విని యోగమచ్యుతా.

కటకవర్ధమాన హస్తము.

గీ. నిండుకటకా ముఖంబులు రెండుస్వస్తి
కంబొనర్చిననది కటకాప్రవర్ధ
మానమిందుండు దైవమై మలయునిదిని
దానచింతాశయములందు దండలాస్య
జక్కిణీ నృత్యములయందు జనుముకుంద.

గజదంత హస్తము.

చ. సరవిని సర్పశీర్షములు సందిళులందగ స్వస్తికంబిలన్
ధరగజ దంతహస్తమగు దైవమొగిం బరమాత్మమీకరం
బురువగుకంబముల్ శిలలు నూనుటపట్టుట నిండుమాట సు
స్థిరముగు హస్తిదంతములు దెల్పదగున్ యదువంశవర్ధనా.

నిషిద్ధ హస్తము.

చ. వెరవుగ ముందునిల్చిన కపిత్థపై ముకుళంబు వంచినన్
ధరణినిషిద్ధ హస్తమగు దైవము తుంబురు దిందుసత్యమున్
కొరతయు లింగపూజనము గోప్యము శాస్త్ర పదార్థసంగ్రహ
స్ఫురణము ధైర్యగర్వములు మోసము న్వనియోగమచ్యుతా.

మకర హస్తము.

చ. పరువడి నర్ధచంద్రములు పైపయినుంచియు బొట్నవ్రేళ్లు రెం
పరయగ దల్చినన్మకర హస్తముదైవము మచ్చ్యదేవుడీ
కరమున కున్న్రుగాదనమ గాథనదీప్రహద మచ్చ్యనక్ర కే
సరిని బిడక్రమంబులు నిశాచరుడు న్వనియోగమచ్యుతా.

వల్లిభాయిత హస్తము.

గీ. శిఖరహస్తంబుపై మృగశీర్ష కరము
నెనయబట్టినవల్లభా యితకరమగు
నతను డదిదైవమింను స్తంభాధిరోహ
ముపరి సురతాదులును దెల్ప నొసరుగృష్ణ.

రతామోద హస్తము.

గీ. కడునరాళము ముకుళ యుగ్మముపతాక
హస్తవిరళము బట్టిన యట్టికరము
క్షితిరతామోద మిందుకురతియొదైవ
మిందుచౌశీతి బంధము జైందునృహరి.

సంయుతహస్తాలు ౨౪ న్ని సంపూర్ణము.

ఇక సర్వాంగాభి నయలక్షణం.

సీసమాలిక. తగుపతాకమున పాదంబులాగుదికాళ్లు
ముష్టిహస్తమున కపోతమునను
జంఘులుమరియర్ధ చంద్రహస్తమున మో
కాళ్లునా పయితొడల్ కరికరమున
వరకటకాముఖ కరమునదత్సంధి
యలగుదస్థలము హంసాననమున
పిరుదులర్ధశశాంక కరమున మేఢ్యంబు
మృగశీర్ష కరమున వృషణయుగళి
త్రిపతాకమున మధ్య దేశంబుముష్టిని
ధరనధోముఖ కపోతమునకు క్షి

శుకతుండమునవళు ల్సూచికముననాభి
పరుగుమూగారు సర్పశిరమునను
స్వస్తికమున రొమ్ము చనుమొనల్ముకుళంబు
ననుపద్మకోశము ననుకుచములు
కక్షమర్ధశశాంక కరమున కంఠంబు
ముష్టిని చుబుకంబు ముకుళమునను
జడనర్ధచంద్ర హస్తమున జెక్కిలిత్రిప
తాకకరంబున దంతపంక్తి
శుకతుండమున నాస సూచీముఖంబున
సందంశమున జెవు ల్సరవి పెదవి
చూట్కులు కనుబొమ ల్సూచీముఖంబున
నళికస్థితిపతాక హస్తమునను
తలముంగురులు త్రిపతాకంబు ననుకేశ
పాశముల్కర్తరీ స్వస్తికమున
నలపల్లవంబున బలు కేశబంధంబు
కర్తరినిమనో వికారచయము
సుగుణంబు బుద్ధియు సూచీముఖంబున
తగుపల్కులెల్ల సందంశమునను
ధరముకుళత్రి పతాకబాణకరావ
ళులను నఖంబులు దెలుపదగును
నవనినెంచంగ సర్వాంగాభి నయమిది
బాంధవాభినయ మేర్పడగణింతు
నపవేష్టితంబైన హంసాసనంబును
మృగశీర్షమునుబట్ట దగుజననికి
తండ్రికిశిఖర హస్తముజెల్లు కర్తరీ
హస్తంబుడగుసోద రావళులకు
నత్తమామలదెల్ప నమరునుముకుళ
హస్తంబుతో నెనసిన సర్పశిరము
బావమరందుల భావింపనింపొందు
సందంశమునన ర్ధచంద్రకరము

నెనరుజెందిన బంధు జనములసూచింప
కరమొసంగుబతాక కరయుగంబు
ప్రాణేశ్వరునిదెల్ప బరగును శిఖరంబు
తగుభార్య నెరుగింప మృగశిరంబు
నల్లునిగణింప ముకుళంబు జెల్లునిటుల
భరతమతమున తిరమైన తెరగులరసి
యభినయించెడు వగమీరి నదిమిటారి
వరసుగుణధామ రామరావణవిరామ.

ఇవి సర్వాంగాభినయములు సంపూర్ణము.

నృత్యహస్తముల లక్షణములు.

ఊర్ధ్వవర్తాలు. ఒనరన్వీచుచు హంసపక్షములు క్రిందొక్కొక్కటన్ మీదు బ
ట్టినయూర్ధ్వవర్తము లండ్రునిందు దగుదాటిన్ తాళవృతంబు గ్ర
క్కునవీవం బరితాపమొందుటయు సిగ్గుంబాలు నగ్గించులా
లనముం గాలియుగంతముం గొనుట దెల్పంజెల్లు గోపాలకా.

తల ముఖములు.

క. రొమ్మునకెదురుగను నూర్ధ్వపు
తమ్ములు విరళముగజేయ తలముఖములగున్
సమ్మతి కిమ్ముగునాశ్లే
షమ్మున మర్దళమునందు జనుగోవిందా.

విప్రకీర్ణములు.

గీ. ఎనయు స్వస్తికహస్తంబు లెడయజేయ
విప్రకీర్ణ కరంబునా వెలయునిందు
కలిత చేలాంచలంబులు కంపనములు
దెలుపజెల్లును వినియోగ మెలమికృష్ణ.

అరాళ కటకాముఖములు.

చ. గరిమనరాళహస్త కటకాముఖయుగ్మము స్వస్తికంబిడన్
కరమరుడౌనరాళ కటకాముఖహస్తము లండ్రునిందు వి
స్ఫురణముమీరనాకు మడుపుల్తగనిచ్చుట హెచ్చు
[మెచ్చుటల్
వరశిఖికీలుబూనుటయు వంతయుదెల్ప దగున్స్మరాంతకా.

అవహిత్థ వక్త్రములు.

గీ. కడుబతాకమ్ములు పొడవ్రగాగ్రద్రిప్పి
వేగక్రిందున వంపన విత్థవక్త్ర
ములగుదేశీయ నటనలు మొదలియడవ
దురుసలెరుగింప జెల్లునిం దునముకుంద.

సూచ్యాస్యములు.

గీ. ఉరముపయినుంచి సూచిక కరమునొకటి
సారిది నిరుదెసజూచిన సూచికాస్య
ములగునివిజూడు మనియెడు పలుకువిరహ
మలసటయునిందు వినియోగ మగుముకుంద.

రేచితాలు.

గీ. హంసపక్షంబులు ద్వేష్టితాయుతగము
ముందుజూచిన రేచితములగునిందు
చదువజదివింప దగినట్టి సకలకథలు
జిత్రపలకంబులును జూప జెల్లుకృష్ణ.

నితంబములు.

గీ. తగుబతాకంబులపవేష్టి తముగనుభుజ
శిరములందుండికటిని జేర్చిననితంబ
ములగునిందతి వివశము నలసూటయును
నద్భుతము ధైర్యమును జెల్లు నభిశయన.

పల్లవములు.

గీ. డంబుమీరబతాక యుగ్మంబుమూడు
మూలలేర్పడ నొకపార్శ్వ మునసుస్వస్తి
కముగబట్టినపల్లవ మమరునిందు
నొందుకొనుటయు నిహతము లొనరుగృష్ణ.

కేశబంధములు.

గీ. రేచితపతాక యుగ్మంబు రెండుదెసల
నుండికుంతలములచాయ నొలయజూప
కేశబంధంబు లగునిందు గెరలుకురులు
సరసనటనలుయొగ నిశ్చలత రేఖ
చేష్టదక్కుటయును దెల్ప జెల్లుగృష్ణ.

కరిహస్తము.

గీ. గరిమచెలిదెసగటకా ముఖమ్మునునిచి
సర్వశిరముల చాయగా జాచిపట్టి
నిలనుకరిహస్త మగుసిందు విలుదివియుట
చక్రమాడుట జడవేటు జనుముకుంద.

త్రిపతాక పక్షవంచితము.

గీ. సరవిత్రిపతాకములు కటిస్థలములందు
దనరజేర్చిననవి త్రిపతాకపక్ష
వంచితంబగు నిందుదయించునూరు
యుగము భేదాతిశయమునుం దగుముకుంద.

పక్షద్యోతకములు.

గీ. పక్షవంచిత మిలజూచు పగిదినొదుట
బరువడిగ ద్రోచిపట్టివ పక్షద్యోత
కలమునందగు నిందున గాధనదియు
నాదిఘోణి నభినయింప నమరుగృష్ణ.

దండపక్షములు.

గీ. జోకతోహంస పక్షుల తాకరములు
నురముపక్కల నొకటిమా ర్పొకటినెనయ
బట్టినది దండపక్షముల్ భామినీవి
లాసయానాదు లిందొప్పు వాసుదేవ.

గరుడపక్షములు.

గీ. కరమరయనర్ధ చంద్రముల్కుటితముల
నొండొకటిముందు వెనకయై యొలయబార్శ్వ
సారితముజేయ గరుడపక్షంబులందు
గమనలీలా నటనరీతు లమరుగృష్ణ.

ఊర్ధ్వమండలాలు.

గీ. జగతినొండొందు మండలంబుగపతాక
యుగళమునుదుటి దెసబట్ట నూర్ధ్వమండ
లంబటందురు నివికాంతు లనుగణింప
గోతమానుట దెలుప బేర్కొనుముకుంద.

పార్శ్వమండలాలు.

గీ. శిస్తుగను నూర్ధ్వమండల హస్తయుగము
పక్కలను జావగానది పార్శ్వమండ
లంబులిందలి కింకిణీ రవముచక్ర
వాద్యములుదెల్ప జెల్లును వాసుదేవ.

ఉరోమండలములు.

గీ. పార్శ్వమండలములు రొమ్ముపజ్జనెదుట
భ్రమితమొందను రోమండలముటండ్రు
చలముకోపమునూ యయుజలదరవము
నింపువినియోగ మగుము ముకుందవినుత.

ఉరోపార్శ్వ మండలములు.

గీ. ఆయురోమండలములు రొమ్మరయుచాయ
నొకటిద్రిప్పుచు నెదుట మరొకటిజాప
నదియు రోపార్శ్వమండలు లందుదనరు
తురగశిక్షయు వల్గితాదులు ముకుంద.

ముష్టిస్వస్తికము.

గీ. ముష్టికరముల నుదరంబు మొనయజేర్చి
స్వస్తికముజేయ నదిముష్టి స్వస్తికమగు
పొసగువినియోగ మిందుకు పోకముడియు
తాల్మిసిగ్గును నందనందన ముకుంద.

ముకుళ స్వస్తికము.

గీ. సముచితస్థితివ్యా వృత్తితముగముకుళ
హస్తములు స్వస్తికంబిడ నవియెముకుళ
స్వస్తికంబివిదళ సంఖ్యలు లజముకుళ
ములునభినయింప జెల్లును మురవిరోధి.

ప్రయుక్తాల పల్లవములు.

గీ. వెలయునల పల్లవంబులు ద్వేష్టితముగ
బరగు రెండొకసరిగాగ నురమున సరస
బట్టినదియె ప్రయుక్తాల పల్లవమగు
స్తనకమల కామితములందు జనుముకుంద.

ఉల్బణములు.

గీ. బనరు నలపల్లవంబులు నొక్కసరిగ
నాగిగదియ జేర్చిపట్టిన నుల్బణమ్ము
లనగదగునిది లోచన వనజములును
నలరుగుత్తులు నెరుగింప నలరుగృష్ణ.

క. శ్రీకాంతా పతికరుణా
సాకల్యత భరతసార సంగ్రహమున వా
క్శ్రీకరుడు చిల్లకూరిది
వాకరు డొనరించెహస్త గరలక్షణముల్.

అసంయుత హస్తములున్ను, సంయుత హస్తములున్ను, సర్వాంగాభి నయములున్ను, బాంధవాభినయములున్ను, నృత్యహస్తములు నున్ని సంపూర్ణము.

— శ్రీ కృష్ణార్పణమస్తు :—

క. శ్రీరామ నీదుకృతియై
సారంబగు భరతసార సంగ్రహమున మే
లారయన యనశిరోభే
దారూఢ క్రమములకును నయముగణింతున్.

ధూతశిరస్సు లక్షణం.

ఉ. చాతురిమీరశీర్షమిరుచాయలకై యొకసారిజాచినం
ధూతశిరంబటండ్రు విబుధుల్మహి తిద్వినియోగమాలియో
గాతతఖేదభావములు నద్భుతమున్మది రానిరీతిసం
జాతమదాలసంబులిరుచక్కగనుం గొనుటల్ రఘూద్వహీ.

విధూత శిరస్సులక్షణం.

క. అలధూత శిరమువెసరం
జలగదలించిన విధూత శిరమగునిందుం
గలుద్రావిన మానవునిం
చలిజ్వర భయములుదెల్ప జనువనమాలీ.

అధూత శిరస్సులక్షణము.

క. మినుదెస నొకపరి మొగమూ
చినను ధూతంబునిందు జెల్లుతనయడల్
తనగర్వ బలాదులునిం
తనిదెల్పుట నందువినుట లంభుజనాభా.

అవిధూత శిరస్సులక్షణము.

క. శిరమొకసారి వసుంధర
నరయుగతిఁ వ్రాల్చనదియె యవిధూతమగున్
నెరసంజ్ఞ సిగ్గుజళుకుం
దిరమునివియు జెల్లునిందు దేవేంద్రనుతా.

కంపిత శిరోలక్షణము.

గీ. ధరణి నాకసమును జూచి త్వరితగతిని
శిరముగదలింప కంపిత శీర్షమందు
కినుకనుడువుట పరుషోక్తి వినుటబెదర
జేయుటయు రోషమీర్ష్యంబు జెల్లుగృష్ణ.

అకంపిత శిరోలక్షణము.

గీ. మహినభంబునకై రెండుమార్లుశిరము
నూచిననకంపితంబగు నారులదెగడు
నహియు సౌజ్ఞసమీపమా వాహనమును
చిత్తవృత్తియు నిందొప్పు శేషశయన.

ఉద్వాహిత శిరోలక్షణము.

గీ. పంబుడగ నొక్కపారి యూర్ధ్వంబుగాశి
రంబునెత్తినను ద్వాహితంబటండ్రు
కంబుకంధర మెదిటి కార్యంబులున్న
తంబునిదిదెల్పుటకు జెల్లు నంబుజాక్షా.

పరివాహిత శిరోలక్షణము.

గీ. తిన్నగాతలవెనుకకు దీసియొక్క
పరుసద్రిప్పిననది పరివాహితంబు
ప్రియమునయమువిలాస విస్మయవిధములు
నింపువినియోగమైతగు నందతనయా.

అంచిత శిరోలక్షణము.

గీ. భువికనుంగొను చందాన భుజముపైని
శిరమువంచిననంచిత శీర్షమందు
మోహచింతామయమ్ములు మూర్ఛలధిక
కార్యభరణమ్ములును జెల్లు కందుజనక.

నిహంచిత శిరోలక్షణము.

గీ. భుజయుగంబులు శిరమును పొడవుగాగ
నెత్తివంచనిహంచితం బిందుచెలుల
లీలలు ప్రకాశతయుకధ లాలకించు
విధము క్రోధాంధులును జెల్లు కుధరధారి.

పరావృత శిరోలక్షణము.

క. వెనుకదెసకయి శిరము ద్రి
ప్పినను పరావృతముదీన విముఖులుకని
గ్గునుచిడిముడివెను చక్కం
గనుగొనుటయు జెల్లురాధికాహృదయేశా.

ఉత్క్షిప్త శిరోలక్షణము.

క. వినువీధి జూచినటు లె
త్తినశిరముత్క్షిప్తమిందు దువినుడుగణముల్
యినచంద్రుల జూచుటపొడ
వనుటఖగము లెగసెననుట లనువొందుహరీ.

అధోముఖ శిరోలక్షణము.

క. ఇలజూచిన చందంబున
తలవంచనదోముఖంబు తగునిందదిసి
గ్గొలటయు చింతయు మ్రొక్కుట
తెలమిన్ వినియోగమరయ నీశసహాయా.

లోలిత శిరోలక్షణము.

చ. కనుగవయున్ నిమీలితము గాదలవాంచిన లోలతంబునై
దనరుశిరంబునందు కలుద్రావికలంగిన వానినిద్రపెం
పునదగువాని దెల్పుటయు మూర్ఛయుదీనతయున్ గ్రహం
[బునో
కనవిధమున్మదాలస మొగిన్ వినియోగము రాఘవేశ్వరా.

ఇది శిరోభేదలక్షణము సంపూర్ణము.

—: దృష్టిలక్షణము :—

పార్శ్వగత దృష్టి.

క. అనువుగనొక పార్శ్వముదెస
గనుగొననాచూపుపార్శ్వ గతదృష్టియగున్
కినుకనొక కెలకుజూచుట
ప్రణయమలుక సౌజ్ఞలిందు బరగుముకుందా.

యాతదృష్టి.

క. ఇరుగెలకు లందునిరుమా
రరుడుగ గనుగొన్నయాత మనుదృష్టియగున్
యిరుదిక్కులు గనుగొనుట బె
దరిజూచుట లందుజెందు దశరథతనయా.

నిమీలిత దృష్టిలక్షణము.

క. కనుమూసిన నునిమీలిత
మనుదృష్టి యటండ్రునిందు నాయాసవిధం
బునునిదుర సొక్కు దుష్కృతి
మును ధ్యానము పారవశ్య మును జెల్లుహరీ.

ఊర్ధ్వతలదృష్టి.

క. మినుదెస జూచినలోచన
మునునూర్ధ్వత లంబటండ్రు మూర్ఛారంభం
బునునున్నతంబు పరమా
త్మనుచంద్రాదులను దెలుప దగుసందుహరీ.

అధోదృష్టి లక్షణము.

క. తనచరణ యుగముదప్పక
కనుగొనుట యధస్థలంబు కడువిన్నదనం
బునునాత్మ గనుటతలవ
పునుసిగ్గును దెలుపనిందు పొందుముకుందా.

ఉన్మీలన దృష్టిలక్షణము

ఉ. కనుదమ్ముల్మరి రెప్పపాటిదక జోకంజక్కగా ముందున
నున్మీలన మిందుదద్భుతము బల్ చేష్టాటుపై యుసిర మిం
చినకోపంబును లక్ష్యముంజ్వలను లక్ష్మీసోదరులసుందరాం
గునివీక్షించు విధంబుదూరగతి కోర్కుల్దెల్పు టొప్పున్
[హరీ.

కంపము.

మ. పలుమారుం గనురెప్పపాటు నజలింపంజేయ కంపంబునిం
దులశృంగారము కంపముంజలియు నృత్యంబగ్నికీలాతటి
చ్చలనోన్మేషము ముద్దుపల్కులు ప్రకాశంబుం తరంగం
[బులుం.
బలువేగంబు కులాలచక్రమును దెల్పంజెల్లు గోపాలకా.

అంతర్మీలనము.

క. మేలగు కనుదమ్ములవఱు
వాలుగ కనురెప్పకొసలు వాల్చిననంత
ర్మీలన మిందులకువలపు
మూలమువగ సొలపుధాన్య మును జెన్లుహరీ.

వ్యావృత్త దృష్టి.

క. తప్పకవలముగ జూడ్కులు
ద్రిప్పినవ్యావృత్తమిందు భృంగముసుడియున్
జెప్పుట మంగళహారతు
లొప్పారు బ్రదక్షిణాదు లొనరుముకుందా.

వైష్ణవ స్థానకము.

గీ. ఉర్విపయినగమానగా నొక్కపదము
పార్శ్వగతినిల్పి మోకాలి పట్టుసగము
వంచియొకకాలు సమముగా వహినిలిచిన
వైష్ణవస్థానకంబండ్రు వాసుదేవ.

సమపద స్థానకలక్షణము.

గీ. సమముగానిరుచరణముల్ జానెడెడము
గాధరణిపయి నొరయ జక్కగనిలిచిన
సమపదస్థానకం బండ్రు సరసమతులు
కమలసంభవగేయాకం కరసహాయ.

వైశాఖము.

గీ. పుడమి నిరుజానలున్నర నెడముజేసి
చరణములు పార్శ్వముఖతగా జిరుదొడలును
వంచిపొడవున గూర్చున్న వడువుదోప
నవనినిల్చిన వైశాఖ మండ్రుకృష్ణ.

మండలము.

గీ. చరణములు నిరుదెసకై బొరయుగపిరు
దులనుకదలక మూడు జేనలుకొలంది
తొడలసందు లెడముగాగ బుడమినిలువ
మండలస్థానకం బండ్రు మదజనక.

ఆలీఢలక్షణము.

గీ. వామపదమున నిలబడి వలపలిపద
మైదుజేనలుకొలదిని పాదుకొనగ
మ్రోలవ్రాలెడు లీలమై నోలినిలువ
నదియె యాలీఢ మండ్రు సీతాభిరామ.

ప్రత్యాలీఢము.

క. ఆలీఢము మార్చిన బ్ర
త్యాలీఢం బండ్రుయిందు నారువిధములై
గ్రాలునునది పురుషస్థా
నాలందురు నటనలక్ ఘనంబగుగృష్ణా.

ఆయతము.

క. కుడిపదము సమతతానట
నెడమపదము పార్శ్వముఖత నిడిమొగవంపై
యెడమచెయి జాచికటితటి
నడరెను శశికరముబూన నాయతముహరీ.

అశ్వాక్రాంతము.

క. పుడమినొకపదము సముముగ
నడరునొకటి పార్శ్వముఖత సనువుగజాసం
డెడమడిమ చాయనూచిగ
నిడనశ్వాక్రాంతమండ్రు యింద్రావరజా.

గతాగతము.

గీ. నడుచురీతి మెల్ల నడుగెత్తిముంగల
నునిచి వ్రేళ్లువంచి వెనకపదము
నటులజార్వనప్పు డదిగతాగతమండ్రు
యిందు ధరసహాయ నందతనయ.

ఫలితము.

గీ. సమముగాగ నొక్క చరణంబుచిటికెన
వ్రేలమరియు బొట్న వ్రేలనొక్క
పదముబొరయ మేను పదగతి మొలివడ
నిలను జరిగినిలువ ఫలితముహరి.

మోదితము.

గీ. కరయుగములూర్ధ్వ కర్కటముగ నమర
నొక్కపాదంబు సమముగా నుర్విబొరయ
నంచితంబుగ నొకటి కుదించినిలువ
మోదితంబందు రిదిపంక్తి ముఖవిరోధి.

—: శ్రీరామజయం :—

ఇకను పాదభేదముల లక్షణము.

సీసమాలిక. పాదభేదములుర్వి పైనంగుళులు మొదల్
సమతనొందినసమ సంజ్ఞదనరు
అవిజరిగిననది యగ్రగాఖ్యంబగు
నొకపార్శ్వమునపాద నికటధరణి
నడిచినమదిఘాతం బంగుళులుదనెత్తి
కుమగుదించినది భ్రమణమగును

నిలమొనవ్రేళ్లూని నిలువకుంచితమగు
ధరకుడికాలును దట్టనేని
ఘట్టితాఖ్యంబొక్క కాలిమడమ వెనక్క
ఘట్టునదట్టిన పార్ష్ణిగంబు
బలురీతి పదములు పార్శ్వస్థితంబైన
పార్శ్వగంబండ్రుయా పదముమొదలు
కడలుర్విదట్టిన ఘట్టితోత్సేధంబు
నున్నతరీతిని నొక్కగుదిని
ధారుణిదట్టిన తాడితబలమండ్రు
పదతలాగ్రతనిల్పి పార్ష్ణిచేత
ధరణిదట్టినమర్ఘటిత మగునొక్క
పాదమునసిల్పి యికనొక పదముబొట్న
వ్రేలిటినసూచియా యన్ని వ్రేళ్లనిలిచి
రహిజరుగ నగ్రతలసంచ రంబుకృష్ణ.

పాదభేదము సంపూర్ణము.

నవరత్నములకు లక్షణము.

సీ. సింహాముఖంబున జెన్నొందు వజ్రంబు
చంద్రకాంతంబర్ధ చంద్రమునను
మునుకొన్న కాంగూల మునపుష్యరాగంబు
మహిచతురంబున మరకతంబు
సందేశమునగణిం చగపద్మరాగంబు
కలితనీలను కటకాముఖమున
నర్ధపతాకనిం పైనగోమేధిక
మలరునౌక్తికము హంసాస్యమునను
పరగునీ కాంతమణియల పల్లవమున
శిఖరమున విద్రుమంబుజ ముఖకరమున
దనరువైడూర్యమును బట్ట దగునటండ్రు
రత్నసూచనవేళ శ్రీరమణిలోలా.

ఇకను నవలోహములకు.

సీ. సరసమౌబంగారు చతురహస్తంబున
తళుకైన వెండి పతాకమునను
నుపమింపదగురాగి త్రిపతాకకరమున
సరవిసిత్తశిఖండ చతురమునను
జిగిమించ దగుకంచు సింహాననంబున
గుళిగలాసంబుకాం గూలమునను
తగరపురేకు లర్ధపతాక కరమున
కడుముష్టికరమున ఘట్టియినుము

నుక్కుతునకలు సూచియం దొనరదెలుప
నమరునందురు భరత మతాంతరముల
సంతతానంత సకల దిగంతరాళ
దంతురితకీర్తి తృష్ణయ సంతకృష్ణ.

ఇకను నవరసాలంకారము.

సీ. శృంగారములపద్మ రేఖెంచుకరమున
వెసత్రిపతాకము వీరరసము
సరసమౌకరుణా రసము ముకుళంబున
తగునద్భుతంబు సందంశమునను
లలిహంస ముఖవిరళంబునహాస్యంబు
నలపూర్ణనాభంబు వలనభయము
ధరత్రిపతాక కర్తరులభీభత్సంబు
తొడరురౌద్రము శుక తుండమునను

శమరసము హంసపక్ష హస్తమునదెలుప
బరగుతదుచిత భావాను భావకలన
లలరముఖలీల గాన్పింప నభినయింప
పాత్రరహియించు సభలోన పద్మనయన.

ఇకను సప్తస్వరాలకు లక్షణము.

సీ. షడ్జస్వరంబుభాస్వన్మయూరంబున
ఋషభంబు గణియింప మృగశిరంబు
చెలగుగాంధారంబు సింహాముఖంబున
నలమధ్యమంబు హంసాననమున
సొరిదిబంచమమెంచ శుకతుండకరమున
ధైవతస్వరము పతాకమునను
నెరయనిషాదంబు కరికంబు నమరిసం
దంశమునను తత్సంయుతముగ

బూనియసమాన భరత కళానిధాన
తానమానము లొదరిన గానకలన
దాబుమీరగ సప్త స్వరంబులెలమి
నభినయింతురు తగపాత్ర లబ్జనేత్ర.

లెక్కకు చూపించె లక్షణము.

సీ. సూటిగా నొకలెక్క సూచీకరంబున
తగురెండునర్ధ పతాకమునను
దనరు మూడనులెక్క తామ్రచూడంబున
చెన్నొందు నాలుగు శిఖరమునను
ముదము నైదనులెక్క ముకుళహస్తంబున
నారనదగుబాణ హస్తమునను
హంసాస్యకరమున నారునొక్కటి లెక్క
యెనిమిదిసందంశ మునగణింప

తొమ్మిదనులెక్క కటకాముఖమ్మునందు
వెలయుబదియన నివిరెండు విడువజెల్లు
పదియునొకటాది సంఖ్యగా బరగునిటుల
కరముసూచింప దగుచాన గరుడగమన.

ఇకను రాసులు చూపెట్టుటకు.

సీ. అరయమేషంబు హంసాస్యకరమున
  జెన్నొందు వృషభంబు శిఖరమునను
దనరారుమిథున మర్ధపతాక కరమున
  కర్కటకంబు కర్కటకమునను
సింహరాశిదనర్చు సింహముఖంబున
  మెలిమిదగుకన్య మృగశిరమున
మొనయుతులారాసి ముష్టిహస్తంబున
  శుకతుండమునను వృశ్చికముదనరు

సరవిగను పట్టుధనువర్ధచంద్రమునను
జనుమకరము పతాకికా స్వస్తికమున
కలశకరమున కుంభ లగ్నమురహించు
మకరకరమున మీనంబు మలయుకృష్ణ.

ఇకను వారనిమిషములకు.

సీ. భానువారంబల పల్లవకరమున
  శశివారమగునర్ధ చంద్రమునను
కడుత్రిపతాకమం గారకవారంబు
  సందంశకరమున సౌమ్యదినము
శిఖరహస్తమునరా జిలుగురువారంబు
  వహిపతాకను శుక్రవాసరంబు
శనివారమనిదెల్ప జనుముష్టికరమున
  తగునిమిషంబు సందంశమునను

నరగడియ కర్ధసూచికా కరమునెరయు
సూచినొకజాము హంసాస్య సూచకమున
రహినిదినములు వత్సరంబుచు బతాక
మునతదుచిత స్థితులుదెల్ప జనుమహేంద్ర.

ఇకను నక్షత్రయోగ తిథికరణములకు.

సీ. అవనినశ్విన్యాదు లైననక్షత్రము
  ల్దెలుపకాంగూలము ద్వేష్టితముగ
బూనిసంఖ్యాక్రమం బుగసూచికరమున
  సూచింపజెల్లును సుముఖమునను
కలితపుంఖితపతాకంబునతిథులెల్ల
  యోగములుపతాక యుగ్మమునను
కరణముల్ మృగశీర్ష కరమునసంఖ్యాక్ర
  మంబునకాల క్రమంబులరసి

సూచికరమున తదుచిత సూచకముగ
వెలుపదగునంద్రు ధరలోన ధీరులైన
భరతశాస్త్ర విశారదు ల్పండితులును
ఘనయశోధన వరదివాకరకులీన.

ఇకను దశావతారములు దెల్పుట.

సీ. మచ్ఛావతారంబు మకరహస్తంబున
  కమఠాఖ్య శుకతుండ కరయుగమున
ఘనఘోణివృత్తి పక్షద్యోతకంబున
  నరహరివర్ధమాన కరమునను
తగువటువేషంబు మృగశీర్ష కరమున
  జామదగ్నినర్ధ చంద్రమునను
త్రిపతాక శిఖరంబు లుపమింపరఘుభర్త
  హలధరాకృతిభాణ హస్తమునను

పటుహిండోత్సంగ కరమున బౌద్ధమూర్తి
కవికిరూపు పతాక వల్గనములందు
భావముచితముమీర దశావతార
ములనభినయింతు రొకదారి మురవిదారి.

ఇకను దశావస్థల లక్షణము.

సీ. మొదటియవస్థచే మోహాంధకారంబు
రెంటను మరుచేష్ట లంటిపెనగు
మూట దేహము డస్సి ముఖసీమవాడును
నాల్గింటమమత భిన్నములుబడును
నైదింటనిర్లజ్జ యగుకోర్కె మదిబెట్టు
నారింటనన్నంబు నరుచిబుట్టు
సప్తమంబున మరుజ్వరముపై దొడరును
నష్టమంబున నునిశ్చేష్టయగును

మన్మరపుతాకు మెదగ్రమ్ము తొమ్మిదింట
పదిట మృతిదోచు బతికైన సతికైన
వసుమతిస్థలిని విదశావస్థలండ్రు
ప్రథితగుణయూధ రుక్మిణీ ప్రాణనాథ.

ఇకను పంచబాణ లక్షణము.

సీ. అరవిందబాణ మబ్బురపు మోహము రేచి
వలరాజుచెయ్యులు గలుగజేయు
కడునశోకాశాస్త్రము ర్వడిమోము వాడమే
నడుగ విభ్రమములు బాడమజేయు
నిలచూతశరము సిగ్గడలించి మించిన
మరులుబొచుచున్న మరుచిజేయు
మల్లెతూపుగఠోర మారజ్వరంబుచే
స్రుక్కించిచేష్టలు దక్కజేయు

నతులనీలో త్పలాంబకం బంగజాగ్ని
తాపమునవ్రేల్చి మరణంబు దోవజేయు
కాయజుని సోయగపుపంచ సాయకముల
లక్షణములివి భువిలోన వక్షిగమా.

సీ. శ్రీకాంతా పతికరుణా
సాకల్యత భరతసార సంగ్రహమువచ
శ్శ్రీకరుడు చిల్లకూరిది
వాకరుడు తెనుంగుకృతి ధృవంబుగ జేసెన్.

శ్రీ కృష్ణార్పణమస్తు.

ఇది పంచసాయకముల లక్షణము.

సంపూర్ణము.

★

—: మృదంగాధ్యాయము :—

క. శ్రీరామ నీదుకృతిమై
సారంబగు భరతసార సంగ్రహమున నిం
పార మృదంగాధ్యాయము
నారూఢి నొనర్తుసుకవు లౌరాయనగన్.

క. రక్షకుడగు శ్రీకౌస్తుభ
వక్షునికృప నృత్యగీత వాద్యాదులలో
నీక్షిత మద్దెలయనుటకు
లక్షణమొనరింతు మొదట లక్ష్యములమరన్.

గీ. ధరమకారము శివుడు శ్రీహరిదకార
మబ్జభవుడులకారమై యభినుతముగ
నక్షయములగునిట్టి మూడక్షరను ల
కివిస్వరూపంబు లబ్జ బాంధవకులేంద్ర.

క. తొలుతటి మకారమూడం
గలుగుటచే గురువు మరిదరలకారం
బులురెండు నులఘువక్షర
ములుననదగు గరిమమీర మురదైత్యారీ.

క. గురుశబ్దంబు మకారము
కరమరయ దకారమును లకారము రెండుం
తిరము గలఘు శబ్దములన
బరగు ధరాతలములోన పన్నగశయనా.

మ. బలుకోనన్నలువైన యేనుగువయిం బల్కొక్కమాటొక్కము
న్వలెభాసిల్లు మకారరూపము శివావామాక్షి కంఠంబునన్
జెలఁగున్ సర్పగతిన్ దకారమెసగున్ సీతాంశురేఖాసమా
కలనన్ మించు లకారమెంచగర మాకాంతా మనోనాయకా.

క. తెల్లని వన్నె మకారము
చెల్లుగ బంగారువన్నె జెలఁగు దకారం
బల్లన లకారమిలబుధు
లెల్ల బొగడ గపిలవర్ణ మినకులతిలకా.

గీ. డంబుగలయంబరము మకారంబునకును
గౌరవంబగు ధాత్రి దకారమునకు
సారమైనజలంబు లకారమునకు
సరవినధిదేవత లటండ్రు సరసిజాక్ష.

గీ. క్రమముమీరంగ గగనబీజము మకార
మవనిబీజంబగు దకార మమృతబీజ
మల నకారంబునా జెల్లునఖిల భరత
మతమునం దెల్లనారయ మానిగేయ.

క. అలఘుతరమగు గురువునకు
నలపరమేశ్వరుడు లలిత మగులఘువునకుం
జెలగు భవానియు నభిమత
ఫలదైవము లండ్రుజగతి బద్మాధిపతీ.

సీ. పరగుమకారంబు గురువై దలలు రెండు
లఘువులై కూడుట భగణమగును
చంద్రుండు దైవమా చంద్రుని తారయు
విశదమౌ దత్కాంతి విట్కులంబు

సోమాఖ్యవంశంబును సురగణంబహియోని
పతియు జంద్రుండు వృషభంబు రాశి
చంద్రికామృతకర స్థగితకీర్తిగుణంబు
డతని స్తుల శుభంబు తత్ఫలంబు

యష్టగుణములలో ముఖ్యమౌపదంబు
గలిగి ఛందోనిబద్ధమై వెలయుననుచు
భరతశాస్త్రజ్ఞులందురు బహుమతముల
కమలదళనేత్ర సీతాస్య కమలమిత్ర.

సీ. మునుకొన్న మద్దెల మూడురూపములందు
వెలయమకారంబు విత్తనంబు
మొలక దకారమా ఫలము లకారమై
బరగునీమూడు రూపములతోడ
మంజుళమైన చర్మము రజ్జువు గూడ
రెండురూపంబులీ రెంటితోడ
పంచేంద్రియంబుల పగిది విరాజిల్లు
నైదు రూపంబులీ యైదు నెలమి

వాదకులకైదు ప్రాణంబులై తనర్చు
ననుచు సన్మౌని మతముల నఖిలశాస్త్ర
సరణి భరతజ్ఞులండ్రు నిశ్చయముగాగ
రక్షితకవీంద్ర శ్రీరఘు రామచంద్ర.

సీ. చందనంబును నల్ల చంద్రయెఱ్రనిచంద్ర
పనసయు వేముని పంచవృక్ష
ములలోన నొకద్రుమాను నలుబదియెనిమిదా
మూలాగ్రమంగుళముల ప్రమాణ
మర్ధాంగుళము మందమై వామముఖమున
పదినాల్గు కుడితట్టు పదియుమూడు
నంగుళములవిరివై మధ్యతలమున
బొటనవ్రేలి పొడవున్నై పొసగజేసి

సోగపశుచర్మమున నూసిశుద్ధదేశ్య
ములకుపదియూరు పంద్రెండు మొదటిబెజ్జ
ములను వాల్లోసరిచి భోనములు నమర్చ
నమరు మద్దెలకిది లక్షణము రమేశ.

సీ. తనరు మృదంగవాద్యమున తద్ధిత్తోన
యనువర్ణములు బల్కుజను మొదటను
వాయించుహస్తము ల్వాడినర్ధచంద్రము
లిందుకు బలినంది కేశ్వరుండు
కపిలవర్ణముల చక్రముల చందంబున
నొగిగన్ను లిరుదట్ల నుండవలయు
బూదియన్నము గూర్చుబోన మినమట్టు
ముదురుచిట్టెము గోధుమలనుగూర్చు

కరిణె చతురంగుళము లొక్కసాణి బోరయు
కుడిదెస నొనర్చడగు నిట్టి కొలదు తెల్లి
వాడకు తెరింగి వాయింపవలయు ననుచు
సూరిజనులండ్రు శ్రీరామ సుగుణధామ.

సీ. శివుడు పూర్వమున తాండవమాడు నెడకాలి
యందె పెల్లెగసి మిన్నంది పడకు
వేళభుజంబుపై వ్రాలి పెన్దొడసోకి
పడనుటి నేలపై బడిన వెసను
నపుడు తద్ధిత్తోన్న యనుశబ్దములు పుట్టె
వరుసచోటులను వహింపకొకటి
వాటికి జాతులు వర్ణాదులునుగల్గి
శివునివల్ల జనించి యవిధరిత్రి

లలి మృదంగాది వాద్యంబులకు ప్రధాన
వర్ణములునై రహించు సంపూర్ణలీల
నని గణింతురు బుధులు మతాంతరముల
కలిత కాంచనచేల రాఘవనృపాల.

సీ. వాము దక్షిణహస్త వాద్యాధి దేవతల్
శక్తియు శివుడు నిశ్చయముగాగ
మొదట వాయించునప్పుడు రెండు చేతులు
సమము గాధీంధం తధిమ యనుచును
ధాంధామటన్న శబ్దములు మ్రోయగజేయ
దగునట్టి సమహస్తలము నెనయ
నపుడందుబుట్టు తియ్యని స్వరాంచితనాద
మాసకారము ప్రాణములదకార

మగ్నియనదగు నిట్టి ప్రాణాగ్నులనెడు
యుగము స్వరయుక్తముగను సంయోగముగుట
నాదముగు నంద్రుబుధులు సమ్మోదగరిమ
మైదిలీ సంగదశకంఠ మదవిభంగ.

సీ. నాదంబు త్రివిధంబులై దగు నందన
ఘోషములను నాదంబు లిలను
దనరు మందరమధ్యదారక సర్వముల
బహుమధురంబులై బలికినయది
నందవాదమును సునాదంబుఘోషనా
దమనంగ రహియించు క్రమముతోడ
తాళగానములతోడ దగునైదును మృదం
గమునకు పంచప్రాణములగు నివియె

తాళమును గానమట్టి గీతమును వాద్య
మనుసరించును నివిమూడున మరియొక్క
యది మృదంగంబనం జెల్లు విదితముగను
మదనగోపాలమధుదైత్య మదవిపాల.

సీ. తత గీత వాద్య నృత్యములు హరి బ్రహ్మ
పరమేశ్వర స్వరూపములు వరుస
వహినుత్తమము జింహవాద్యంబు హస్తవా
ద్యముమధ్యమము కనిష్ఠమనునదియు

పాద వాద్యంబండ్రు ప్రకృతియే తను
వగు తను మధ్యమున ప్రాణమొనయు ప్రాణ
మధ్యంబునను ధ్వని యాధ్వని మధ్యంబు
నను నాదమొదవు నన్నాదమధ్య

మునను శివుడుండు నీ పంచమూర్తులకును
బ్రహ్మ మదిదైవ మిభ్భంగి భరతమతము
నరయుధన్యులు మాన్యులటండ్రు సభల
నభవ సన్నుతనామ సీతాభిరామా.

క. శృతి తల్లి తండ్రి గీతము
హితుడు మృదంగము సదా విహిత తాళం బా
ధృతితోడబుట్ట వగుసం
గతి నటనకు ప్రాణపంచ కంబిది కృష్ణా.

ఇకను తాళ లక్షణము.

సీసమాలిక. తాళల క్షణము బిత్తరపు తామరపువ్వ
తీరువట్ర వదనరారు నగుచు
విలసిల్లు పదమూడు వ్రేళ్లచుట్టును రెండు
వ్రేళ్లగుల్భము నొక్క వ్రేలిమట్టు
నిమ్నమై రజముబూన్చిన కంచు పదునాల్గు
పలములా లోహంబు పది పలములు
నమరు తాళపుజోడు నంగుష్ఠ తర్జను
లును వ్రేళ్లు కురుచగా కొనలబట్టి
యట్లు వ్రాయ జేయనందల్ప నాదముశక్తి
భూరి నాదంబు శంభుడనజెల్లు
శివ తాళమగు కుడిచేతి దివామహ
స్తము బూనినదిశక్తి తాళమండ్రు
యలశక్తి శివ తాళములకు దుంబురు నార
ద ప్రవరులు నధిదైవతములు
నిలమ కాంతరము లందలిశక్తి శివ తాళ
ములకు బ్రహ్మయు విష్ణుమూర్తులండ్రు

శక్తి తాళమునకు శక్తియు శివ తాళ
మునకీశ్వరుడు గుల్భమునకు లక్ష్మిశ్రే
ద్వారస్థలమునకు వాయువా రెండు సూ
త్రములకు వాసుకి తక్షకులును
నధిదైవతము లిందు నద్భుతగతిబుట్టు
నక్షయాప్తి ఝుటా ఘుటాక్షరములు
నివి బూనుహస్తంబు వెడమచెయి కటకాము
ఖము కుడిచెయి కపిత్థము నెసంగు
నిట్టి తాళము మొదల్పుట్టుట తాండవ
లాస్యంబు దేవ శీలంబులగుట
దత్ప్రిధమాక్షరద్వయము సంయోగమై
తాళంబ నగజెందు ధరణియందు
నటుగాన తాళమా నటన ప్రియుండునై
బరగునా తాండవేశ్వరునివలన
జనియించె నీ తాళమును గీత వాద్యన్ర
త్యము లొకింత తొలంగ కనుసరించు

ననుసరించురస స్థితి వినికి దనరు
వినికి దనరస భాజనం బెనయుముదము
ముదముగ ననెన్నికగు నంద్రుముని మతముల
కమల సంభవగేయ శంకరసహాయా.

సీ. మహినీశ్వరుడు మున్నమశ్శివాయ యటన్న
పంచాక్షరీ మంత్రపంక్తి మొదట
శ్రీ ఓం యనెడు రెండు సిద్ధ బీజాక్షర
ములనుంచి యావర్ణములు జపించు
మని నందికేశ్వరు కనుమతియొసగతా
మహిమచే శ్రీ ఓం నమశ్శివాయ
యను వర్ణముల ధృవంబును మట్యమునురూప
కము జంపె త్రిపుట తాళమును మరియు.

సమత నటతాళమేక తాళమునుబుట్టి
లలిని సూళాది సప్తతాళములు సంగ
జెంది జాతుల దగు వీటియుందనంత
తాళములుబుట్టె సండ్రు సీతా కళత్ర.

సంగీత షడంగముల లక్షణము.

సీ. అజుడు తాసృజియించి ప్రజల నిర్మిలి పాల
నము జేయు నెడవారి శ్రమముడంచు
సంగీతమును సృజింపంగనా సంగీత
మునకు మతం గాదిమునుల వలన
నారంగములుగల్గె నవియెయ్యవి యటన్న
నల సభాపతియు సభ్యులును సభయు
తగు గాయకుండు వాదకుడు పాత్రయునివి
సంగీతమునకు షడంగములగు
వీటి లక్షణములు చాల విశదగతుల
నేర్పరింతును ధీజనం బెన్నుకొనగ
నవధరింపుము దయతో నరవికులీన
జానకీనాధ జితదైత్య శత్రుయూధ.

సభాపతి లక్షణము.

సీ. శ్రీమంతుడై తానశేష శాస్త్రజ్ఞుడై
కళాభిజ్ఞుడై యనఘుడైయ్యు
సత్య దయావాగ్వి చక్షణ సద్గుణ
వ్రజముగల్గి ప్రసన్నవదనుడైయ్యు
ధర్మతమాదరస్థగిత కీర్తులయందు
మదిగల్గి ధన్యుడై మాన్యుడైయ్యు
దాతయైభువన విఖ్యాతి మీరగనృత్త
గీత వాద్యాదుల రీతులెరిగి
శుద్ధ దేశియ్యమార్గ ప్రసిద్ధుల రసి
కౌర్యమును జ్ఞానము చితంబు సరసమెలయు
గరిమ వేట్క విలాసములే గలిగి నతడు
రహి సభానాయకుడటండ్రు రఘుకులేంద్ర.

ఇకను సభాజన లక్షణము

సీ. రసికులై కల్మష రహితులై మధ్యస్థు
లై సావధానులై యధికులైయ్యు
భట నటగాయక ప్రముఖులమర ప్రమో
దములోర్చి వివరించు చతురులైయ్యు
నవినయవంతులై వివిధ భావా భావ
ము లెరింగి సుగుణ సముద్రులైయ్యు
కార్యస్థులై మేరుధైర్యులై మదమచ్ఛ
రములు మాని వివాదిదనునులైయ్యు
నిరతము మకారవంతులై నృపతిచిత్త
మరసియౌచిత్యముల వేళలను సరించి
మంచి నడకలచేమించి యెంచదగిన
వారు సభ్యులటండ్రు రావణ విరోధి.

ఇకను సభామంటప లక్షణము.

సీ. మహిత చిత్రిత సూనమాల్య కాంచనమణి
మయమగునాస్థాన మంటపమున
నుత్తరముఖమైన నొగి తూర్పుముఖమైన
నొనర సింహాసనంబుంచవలయు
నందు సభావిభుండఖిల భూషణముఖ్య
మండ నండగుచు గూర్చుండవలయు
నతనికెడమ పార్శ్వమందు పట్టపుదేవి
కుడితట్టు మంత్రులు కుడియెడముల
కవులు గాయకులాదిగాగల బుధులును
వెనకదెస నన్య నృపతులు ఘనహితులు
నుండదగి యన్నివిభవముల్ నిండిదనరు
నది సభామంటపంబండ్రు మదనజనక.

ఇకను గాయక లక్షణము.

సీ. సరస నానా లాపన విధస్వరముల వర్జా
వర్జముల రీతి భావములును

మరి తాళలయలు మందమధ్య తారక
ముల గాంచు హృత్కంఠ మూర్ధ్నులనెడి
త్రిస్థానము లెఱింగి దేశ్యంబు లన్నింటి
బాటిమినను రక్తి బాడనేర్చి
గీతశాస్త్ర ప్రౌఢి చాతుర్యవంతుడై
శ్రమకోర్చి సముచితస్థాయి నేర్చి
వర్ణ కల్పకుడై సుధీవరుని చెంత
శిక్ష నేరిచితాసిక్ష జెప్ప నేర్చి
మధురమగు కంఠమును గల్గి మాన్యుడైన
యతడు గాయకుడండ్రు సీతాభిరామ.

ఇకను మద్దెలకాని లక్షణము.

సీ. లక్షణయుక్తమైయ క్షీణమగు మృదం
గముబూని యితర దిగ్భ్రమలుమాని
పాటయు కొనుగోలు నాటయు నెటుబోవు
దారి ననుసరించి దముడించి
చాతుర్యుడై దేశ్యరీతులు మరి తాళ
జాతులు మర్మముల్ జతులు తెలిసి
మెరవడి కల్గియే మరకకాల జ్ఞాన
నిపుణుడై ముఖ విద్యలు పను నెనసి
రంగురక్తులు బల్కు తెరంగు లెరిగి
యల యకలులేని యవధాన నలనబూని
యింపు సొంపు రహించ వాయించు నతడు
వాదకుడటండ్రు శ్రీ దేవవాసుదేవ.

ఇకను పాత్ర లక్షణము.

సీ. అలివేణి విద్యుల్లతాంగి బింబాధరి
జలజాక్షి కలకంఠి చంద్రవదన
ముకురకపోల చన్పకనా సమంజరీ
కుచమత్త గజయానకుంధర దన

హారి మధ్యనతనాభియంభోజ పాణిశా
తోదరి సరసరంభోరు యుగళి
బిసల సద్భుజకాండపృథ్వీనితం బప
ల్లవ చరణయునై విలాసగతుల
నెన్నికయు బిన్నవయసును నన్నిగుణము
లెనసినగు మోమువగు ప్రౌఢతనము చెలగ
నటన గానాభినయముల పటిమల మరు
నది యెసత్పాత్రయండ్రు సీతాభిరామ.

ఇకను నట్టువుని లక్షణము.

సీ. వివిధ మతాంతర విధులందు విదితమా
భరత మర్మములెల్ల ప్రౌఢినరసి
తాళదశప్రాణ తతికిహస్త ద్వాద
శప్రాణములకు లక్షణము లెరిగి
పేరిణిజక్కిణీచారి ప్రముఖ శు
ద్ధ దేశీయరీతుల తెరగెరింగి
దనరు చతుర్విధాభి నయంబులును శిరో
నేత్రభేదాను లన్నియును దెలిసి
శిక్ష జెప్పగ నేర్చి విచిత్రగతుల
బాత్ర నీటియింప జేయ నేర్పరియు నగుచు
ననఘమతియై జితేంద్రియుడైన యతడు
నట్టువుడటండ్రు బుధనుతనామ రామ.

పాత్ర ప్రవేశ లక్షణము.

సీ. రంగమంటపమున రహిసభాపతి కెదురుగ
బ్రవేశించి రాదగును పాత్ర
పాత్రకు దక్షిణ భాగంబున మృదంగ
వాదకు డొగినుండవలయు నతని
వెనకదిక్కున శంఖమును కాహళల వాద్య
మొనరించు వాదకులుండవలయు
పాత్రకు మరి వామ భాగంబునందుగా
యకుడుండగావలె నతని వెనుక

నొనరసుతికాదు వాసికుడుండవలయు
పాత్ర వెనుచక్కనటుడుండి భరతసరణి
నింపుదళుకొత్త సభల నటింపజేయ
వలె నటుండ్రు జగతిలోన నలిన నయన.

మ. తెలియన్నిట్లను లక్షణంబు లెసగన్ తెర్థయ్యమాత్రంబు వి
ద్యలుచాటించి వికారులొందుదురు దోషావజ్ఞతల్ శాస్త్రరీ
తుల మేలారశివిన్కిజేయు గుణవంతుల్విన్న భూమీపతుల్
కలిమిన్ ఖ్యాతి శుభంబులొందుదురు శ్రీ కాంతామనోనాయకా.

క. శ్రీ యుక్తిగ సుధీసమ
వాయముడగ చిల్లకురిది వాకరుకు చిత్తో
పాయ మెసంగ మృదంగా
ధ్యాయము దెనుగున రచించెనవని రహించన్.

శ్రీ కృష్ణార్పణమస్తు.

పూర్వరంగ మంటప విధానము.

ఉ. శ్రీ గణనాధ సన్నుతవిశేషల సద్గుణమాధ సర్వవే
దాగమ సారభోగి వరహార హిమాచల ధీరసత్కృపా
సాగర పార్వతీతనయ సాధుజన ప్రియవిఘ్నరాయసా
భోగమనోరధంచె నయపూజలుసేయుదు నిన్నుమున్నగన్.

చ. మొనగలదంతపంక్తి నగుమోము జగాజిగి సొగలీనుబల్
తనువును దీర్ఘ బాహువులు దారమణీ మయహారముల్ తగం
దనరెడు క్షేత్ర పాలవినుతా శ్రితజాలని నుందలంచి బే
ర్కొనియెద నాట్యకృత్యమునకున్ లెరనానతియిమ్ము మిమ్మెయిన్

శా. వాణీకాంచన గర్భురాణి నుతగీర్వాణీఘన శ్రోణి స
ద్వీణాపుస్తక పాణిబంభరల సర్వాణీ పురాణీ శుకీ
వాణీనాదు విచిత్ర సర్తనకళావై చిత్రిధాత్రీజన
శ్రేణుల్గాంచి గణింపజేయవె నినున్ సేవించి ప్రార్థించెదన్.

చ. సముచిత నాట్య కర్తయగు సాంబనినుం భజియింతు సర్వలో
కములకు కర్తయైన మురఖండన నిన్నును తింతు దివ్యులన్
క్రమమున బ్రోచునీదలతు కాంచన గర్భసురేంద్ర సైనిక
త్వముగను బాహులేయ నిను వర్ణనజేయుదు నిష్టసిద్ధికిన్.

మ. బల భిద్దండిజవేశయ క్షుముఖ దిక్పాలార్కచంద్రాది
దివ్యుల మిమ్ముందలతున్ మదియ్య జనచేతోల్లా సలాస్య క్రియన్
వెలయించంగదరయ్య లియ్యముగనిర్విఘ్నంబు గాఢంబుగా
నలువంబా భరతాగమక్రమ నిదానస్ఫూర్తిగా కీర్తిగన్.

మ. శృతికిన్ సంయుత లీలమేళ జతుల స్తోకంబులై
రీతులాతతమై మించ జతుర్విధంబులగు వాద్యంబుల్ మనోహృద్యమై
ప్రతిభా శ్రీశుభదంబునై దనరు శబ్దానంది కాత్యాయనీ
సుతతాళంబు రహించ మోదము చితజ్ఞుల్ గాంచగావించెదన్.

సీ. అని శంబు పంచభూతాత్మమై చాల
వెలయ చరాచరంబుల వహించి
తులలేని సకల వస్తువుల కాధారమై
జలధులు మొలనూలువలె ధరించి
పొసగ జతుర్దశ భువనమ్ములకును మూ
లాధారరూపమై యధి వసించి
ఓంకార బీజ సంయుక్తమై బ్రహ్మాది
దేవతల్ మించ పొందిక రహించి

పొలుపుగాంచిన తల్లివో భూమిదేవి
నీకు మ్రొక్కెద ఘనమైన నృత్యకలన
దళము కొనునాదు పాదఘాతము క్షమించి
దయను బ్రోవగదమ్మ మాధవునికొమ్మ.

చ. సలలిత వేదశాఖలను శాస్త్రములున్ సుమముల్ కవిత్వమున్
చిలుకలగుంపు గీతిక విశేషములున్ మదభృంగ సంఘము
న్నలఘు పురాణముల్ పికచయంబు ప్రసంగము లస్పలంబులుం
గల సభయన్ సురద్రుమముగాంచి గణించి నమస్కరించెదన్.

సీ. శృంగారశీలుడై శ్రీమంతుడై కూర్మి
గలిగి పాత్రాపాత్రములను దెలసి
సంగీత సాహిత్య సకల విద్యా కల్ప
నలచే దనర్చితా దెలియ నేర్చి
తౌర్య త్రికంబును తగు శుద్ధదేశియ్య
నాట్యాభి నయముల నయము తెరిగి
ధాతయై జగదీశ దూతయై ధారుణీ
నేతయై సద్గుణోపేతుడగుచు
సత్య ధర్మదయా శౌచ శాంతి ధైర్య
శౌర్యసాగర మేధావిచ క్షణములు
పాటిదప్పక నన్నిట మేటియగుచు
దనరు నట్టి సభానాయకుని గణింతు.

సీ. నగుమోము నిగనిగల్ తగుమేను జిగిబూన
నగుమోవి సొగసైన వగలు గల్గి
తళుకు చెక్కులు కోర్కెలొలుకు చూపులు తేనె
జిలుకు పల్కులు నీటుగులుక గల్గి
సములు తేరిన సోయగములు భూసుత సద్గు
ణములునుల క్షణాంగములు గల్గి
నానావిభేద ప్రధానతాళజ్ఞాన
గానాది విద్యలు బూనగల్గి
కులము శీలంబు గురుభక్తి తెలివి గల్గి
కూర్పు మర్యాద చాతురి నేర్పు గల్గి
సొగసు వయసున నవరస రసికమైన
పాత్ర సత్పాత్రయందురు భరతవిదులు.

సీ. విఘ్నముల్తొలగభూ విభునకు రాజ్యాభి
వృద్ధిగాదివ్యులు వేడ్కచెలగ
పాతకుల్ తత్తె సంప్రీతి గాంచగ పంచ
భూతముల లరవిభూతి దనర

సురుచిరంబుగను భూశుద్ధిగానాచార్య
శిక్షయు బరిపూర్ణ సిద్ధిగాగ
చూపరులు గణింప సొంపు సంపాదింప
సకల శాస్త్రజ్ఞులు సన్నుతింప
భూనుతులతోడ శుభకరమైన ప్రథమ
మంగళంబును మరి పూర్వరంగ మెలమి
నాచరించెదనా నేర్చినటుల సుజన
బృందములకును లోచనానందములుగ.

ఉ. మంజుల వాగ్గరీకుసుమ మంజరులన్ జనచిత్త కంజముల్
రంజనమై దనర్పగ విరాజితనర్తన శాస్త్రరీతి స
వ్యంజక మొప్పగా భగవదర్పితమై శుభదంబుగాగ పు
ష్పాంజలి సేయుదున్ సవినయంబు ముదంబు ఘనంబు డంబుగన్.

క. మునిజన సన్నుతుడగు రా
ముని కర్పితముగ సంధీ ప్రముఖులారసి మే
లన పూర్వరంగమిల ను
ర్వ నొనర్చెను చిల్లకురిది వాకరుడెలమిన్.

ఇది పూర్వరంగ మంటప విధానము సంపూర్ణము.

శ్రీ కృష్ణార్పణమస్తు.

దండె లక్షణము.

సీసమాలిక. భవుడు పూర్వంబున భద్రకాళిని మించి
తాండవంబున గెల్వదలచినపుడు
తనచేత నొనరు బెత్తంబు డోలాహస్త
మున బట్టి సమపాద మెనయమెట్టి
ధీయని సుస్వరస్థితి చిత్ర తర నృత్య
మొనరించి కాళియు ననుసరించి
తత్తధీం ధీయని నృత్తవైఖరి మించ
నాహరుడ విహిత వ్యాజమూని

యద్వేష్టితంబుగా నొక పదాబ్జం బెత్తి
తెయ్యని దండెంబుపై యియ్యనిచిన
నవుడు కాళి సలజ్జయై నృత్యముడిగిన బ్ర
హ్మాది దిప్యులాభవుని జయము
పొగడంగ శంభుడు పొంగియాడం డెంబు
నజునిచేతి కొసంగె నయ్యజుండు
నింద్రున కిచ్చె నయ్యింద్రుండు దేవతా
మానికొసంగె నమ్మానివరుడు
గంధర్వ పతికిచ్చె గంధర్వ పతియును
నమరుల నాగవానులకొసంగె
వారలాదండెంబు వసుధ నాట్యారంభ
వేళతద్విధ మెల్ల విదితముగను
వెనురుదండెము మూడు వ్రేళ్ల లావును నేడు
జానల పొడవునై చక్కజేసి
చుట్టుగ్రమ్మెక క్రొత్త పట్టు వస్త్రముగట్టి
గణనాయకుని సమ్ముఖమున బెట్టి
నవ పాత్రచే విఘ్ననాథ తాళ మృదంగ
వితతితో పూజగావింపజేసి
తగిన పాత్రలచేత దండెంబు నిరుగడల్
పట్టించి యానవపాత్ర నెలమి
విపులమై బరపుధాన్య పురాశిపై నిల్పి
యాచార్యుడు చితకృత్యములు సలిపి
యపుడు దిత్తితెయ్యటంచు నన్నిటిమొదల్
శీకైన యడవ నటింపజేసి
పూర్వరంగము రీతి, పుష్పాంజలి విభాతి
పాటించి తత్క్రమ పద్ధతిగను

శిక్ష జెప్పంగవలయు నీక్షితితలమున
ననుచు నియమించిరని భారతాది భరత
మతములందెల్ల దగు జగద్ధితముగాగ
భానుకులపాల జానకీ ప్రాణలోల.

ఇది దండె లక్షణము సంపూర్ణము.

ఇకను రాగ లక్షణము

సీ. ఋగ్వేద సంభవుల్ రూపముల్ తెల్పగు
బ్రాంహ్మణుల్ భూపాలభైరవులును
యజురాత్మ సంభవుల సురరూపమెరుపు
శ్రీరాగ పంజరుల్ క్షితిపవరులు
సామవేదమున వసంత మాళవులును
వైశ్య జాతులు పేత వర్ణులైరి
భువిని దర్వణమున బుట్టెను నాట బం
గాళముల్ శూద్రులు గరిమ నలువు

నొకని కొకనికి సతులు ముప్వురు తలంప
నెరిగి స్త్రీ పురుషార్థము లేర్పరించి
పాడనేర్చిన వారెపో భాగ్యవంతు
లగుదురిది రాగలక్షణం బబ్జనాభ.

క. మేలి వసంతము భైరవి
పోలంగా పంజరంబు భూపాళము బం
గాళము నాట్టక రాగము
మాళవ శ్రీరాగమాది మహిలో పురుషుల్

సీ. భాళియు బిలహరి పరికింప మలహరి
భార్యలై వెలయు భూపాళమునకు
పాడియు శంకరాభరణంబులా హుశీ
ఘనత నిల్లాండ్లు బంగాళమునకు
సావేరి సామంత సరసగుండ క్రియల్
మాని నీ రత్నముల్ మాళవికిని
మేఘరంజి కురంజి మించిన గాంధారి
పాయక నిల్లాండ్లు భైరవికిని

నొకని కొకనికి సతులు ముప్వురు దలంప
నెరిగి స్త్రీ పురుషార్థము లేర్పరించి
పాడనేర్చిన వారెపో భాగ్యవంతు
లగుదురిది రాగ లక్షణం బబ్జనాభ.

సీ. దేశాక్షి మోహన దీప్తరామ క్రియల్
పంజరంబున కైరి ప్రాణసఖులు
కాంభోజి ధన్యాసి కడు చెలంగు ముఖారి
రమణులు మహిని శ్రీరాగమునకు
ఘంటా రవంబును కల్యాణి సౌరాష్ట్రి
నాటకు లింతులు నయముమీర
ఘూర్జ పంతువరాళి కొమరొప్పమారువ
సతులు నిద్ధరలో వసంతమునకు

నొకని కొకనికి సతులు మువ్వురు దలంప
నెరిగి స్త్రీ పురుషార్ధము లేర్పరించి
పాడనేర్చిన వారెపో భాగ్యవంతు
లగుదురిది రాగ లక్షణం బబ్జనాభ.

ఉ. శ్రీయుత చిల్లకూరి కవి సింహదివాకర తారకాది నా
రాయణదాసు లక్షణ వరాగ్రణిధీమణి భద్రవాచకా
ధ్యాయతకీర్తి వ్రాసె భరతార్ధము సద్బుధు లెంచ ధాత్రిలో
శ్రేయము మీరగా వెలయు శ్రీ రఘురాముని రక్షణంబునన్.

ఇది భరత సార సంగ్రహము సంపూర్ణము.

శ్రీ మంగళాయనమః, శ్రీ కృష్ణార్పణమస్తు

కరకృత మపరాధం క్షంతు మర్హాంతి సంతః

శ్రీమతే హయ గ్రీవాయనమః.

తప్పులు — ఒప్పులు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	8	నొనరింపుడు	నొనరింపుడు
,,	11	భరయాచార్యులు	భరతాచార్యులు
,,	12	అరురార	అరుదార
,,	18	లసద్వాదశ	లసద్ద్వాదశ
,,	22	బాంధవా	'బాంధవా
2	18	వారి	చారి
,,	28	బుంగమాడులు	జంగమాదులు
3	2	విలశిలు	విలసిలు
,,	4	ముకుంద	ముకుందా
4	3	లాక్షణిక	లాక్షణిక
,,	7	అంగిక	ఆంగిక
,,	8	వాచి	వాచిక
,,	8	ఎరుంగించెద	ఎఱింగించెద
,,	21	ఉగ్గలించి	ఉగ్గడించి
,,	23	ఉగ్గలింప	ఉగ్గడింప
5	8	అభిదాన	అభిధాన
,,	12	మొడలియుండు	మొదవియుండు
,,	18	త్యంబుక	వ్యంజక
,,	18	వ్యంబుకాచినయంబటంద్రు	వ్యంజకాభినయంబటంద్రు
,,	27	తాద్వేష్టితంబులు	తోద్వేష్టితంబులు
6	1	ప్రసాదిత	ప్రసారత
,,	3	బునునందు	జనునందు
,,	8	పుంఖితమంద్రు	పుంఖితమంద్రు
,,	9	వెలుకను	వెనుకను
,,	14	ఎదిటి	ఎదుటి
,,	25	క్మ్రకరుడు	క్రీఁకరుఁడు
7	7	బాట్నుక్రేల్	బొట్నుక్రేల్
,,	18	నిభయ	నిలయ
,,	18	మారియు	మఱియు
8	9	యందు	యందును
,,	19	విష్ణువలన	జిష్ణువలన
,,	21	గుహుందెఱుపు	గుహుండెఱుపు
,,	22	సుదర్శనాపేంద్ర	సుదర్శనోపేంద్ర

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
8	22	నిర్జ రేంద్రులు	నిర్జ రేంద్రులు
,,	27	కర్ణరథ	కర్ణరద
9	1	కైతల	కైతక
,,	8	అశృ	అశ్రు
,,	9	వ్రాసుట	వ్రాయుట
,,	12	అభినయింపందగు	అభినయింపంగదగు
,,	20	పల్లవద్రువ	పల్లవద్రుమ
,,	22	నిద్దరను	నిద్దురను
,,	28	తడుచి	తదుచిత
,,	25	తనూభవ	తమాభవ
,,	27	ధరి	ధర
10	1	వారునియందొడలె	హరునియందొదవె
,,	6	దాత్రీజ	ధాత్రీజ
,,	18	తెల్లు	జెల్లు
,,	14	పట్టడగు	పట్టదగు
,,	18	నదినది	నది
,,	22	మావికా	మాలికా
,,	27	ఖగూజ	ఖగరాజ
11	1	మెడజెయ	మెడఁజేయ
,,	19	తర్జునిం	తర్జనిం
,,	26	అతడె	అతఁడే
12	8	ప్రదిక్షణ	ప్రదక్షిణ
,,	3	ధ్వాన	ధ్యాన
,,	5	స్వెద	స్వేద
,,	6	కలి	కవి
,,	7	విటివిట	విటవిటీ
,,	8	అమృతాక్షీర	అమృతక్షీర
,,	9	భృకుటి	భ్రుకుటి
,,	10	బికుర	చికుర
,,	,,	కోండ	కాండ
,,	11	రమణియ్య	రమణీయ
,,	12	మేఖలాంత్త	మేఖలాంత
,,	,,	నరాశమా	నరాళమా
,,	15	తుడలు	తుదలు
,,	17	షోణ	శోణ
,,	17	కులందు	కులంబు
,,	19	ధమర్గు	ధనుర్గు
,,	22	శారికాశీర	శారికాకీర
,,	26	బాంహ్య	బాహ్య

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
18	8	సనస్న	పన్న
,,	12	యందుగ్రుడు	మందుగ్రుఁడు
,,	15	మూర్ధు	మూర్ఛ
,,	17	ఘర్షణ	కర్షణ
,,	25	నల్వ	నలు
14	5	నల్తనా	నరనా
,,	21	కపిత్త	కపిత్థ
,,	27	తీవరుణుల	తీవరారోహాల ?
15	1	మండరాఘర్షణ	మందరాకర్షణ
,,	1	మందవదన	మందపవన
,,	8	కవిత్థ	కపిత్థ
,,	16	దర్పన	దర్పణ
,,	28	తర్జుని	తర్జని
,,	24	సూచిముఖమగు	సూచీముఖమగు
16	10	సోప్య	సోద్య
,,	12	మురాసురాంతలా	మురాసురాంతకా
,,	25	వల్మీకి	వల్మీక
17	2	వకోరక	చకోరక
,,	10	మరుల్	కురుల్
,,	16	బానజాన	చానజాణ
,,	20	సర్పశీర్ష	సర్పశీర్ష
,,	24	కర్థమ	కర్దమ
,,	25	వాల్మీకవందన	వాల్మీకనందన
,,	27	సంజ్ఞామరర్పి	సంజ్ఞామరర్షి
18	1	తేజమూపుపై	తేజిమూపుపై
,,	2	ఓంయును	ఓయను
,,	5	సర్భచతుర్క	సర్పచతుర
,,	10	చలశర్భ	చలసర్ప
,,	12	అంగుష్ట	అంగుష్ఠ
,,	17	జూచిన	జాచిన
,,	26	పుండ	పుండ్ర
,,	26	కుండ్య	కుడ్య
19	1	మృగ్గు	మ్రుగ్గు
,,	2	నాల్లు	నాల్గు
,,	4	జనార్థనా	జనార్దనా
,,	8	కాంగూల	కాంగుల
,,	18	రకరక	కరక
,,	18	కండుకములు	కందుకములు
,,	19	అంగుంష్ఠంబు	అంగుష్ఠంబు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
19	20	నద్రివేలి	నడ్రివేలి
,,	20	నిది	నిడి
,,	21	కస్యపుని	కశ్యపుని
,,	24	కరంబుల	కరంజల
,,	25	చాతుర్ప	చాతుర్య
20	12	కస్యపుని	కశ్యపుని
,,	20	కుడంబు	కుడ్యంబు
,,	21	నీవినదల్చుట	నీవివదల్చుట
,,	24	మానుకొను	మునుకొను
21	2	మాత్యమాంగుష్ఠ	మాధ్యమాంగుష్ఠ
,,	,,	తర్జనూల్	తర్జనుల్
,,	16	సమరములు	సమరము
,,	20	నివి	నిడి
,,	24	అమరప్రజ	అమరవ్రజ
,,	30	గృష్ణా	గృష్ణ
22	2	హంసాస్నమున	హంసాస్యమున
,,	5	మదయ	మరియ
,,	8	సంగీతలాస్న	సంగీతలాస్య
,,	23	మిలను	మిలను
,,	24	లవిలోన	లవనిలోన
,,	25	రావను	రావన
23	8	చుంబిన	చుంబన
,,	8	పట్టడగు	పట్టదగు
,,	11	గానల్	గొనల్
,,	13	మెరపు	మెరుపు
,,	23	అంగుష్ఠమును	అంగుష్ఠములు
,,	29	క్షార	క్షీర
24	6	పితాక	పతాక
,,	8	శృతుయందు	శ్రుతులయందు
,,	8	శతమన్యడల	శతమన్యుఁడల
,,	14	జీమ్మృట	జిమ్మృట
,,	23	అదిదైవము	అధిదైవము
,,	28	అసురవైరీ	అసురవైరి
25	12	మూర్వర	మూర్వర
,,	15	చలగు	చెలఁగు
26	2	మణీకట్టులు	మిణికట్టుల
,,	5	జెందును	జెందిన
,,	10	విస్త్రీర్ణమును	విస్తీర్ణమును
,,	18	కార్తికేయ	కార్తికేయుఁ

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
26	15	నగములం	నగముల
,,	17	జూచినం	జూచినఁ
,,	20	వీలలు	లీలలు
,,	23	మృకుండు	మృకండు
,,	25	జనార్థనా	జనార్దనా
27	2	ముకముల	ముఖముల
,,	8	నర్థ	వర్థ
,,	22	దురాళములు	అరాళములు
,,	,,	స్వస్తికరతి	స్వస్తికరీతి
,,	24	కుచకోపన	కుచగోపన
28	15	ధర్పణోరగ	దర్పణోరగ
29	2	రంధ్రము	రంధ్ర
,,	18	కపిత్థపై	కపిత్థముపై
,,	19	దుంబురుదిందు	దుంబురుఁడిందు
,,	24	మచ్యదేవుఁడీ	మత్స్యదేవుఁడీ
,,	25	మచ్య	మత్స్య
30	4	అదిదైవము	అధిదైవము
,,	19	మేధ్యంబు	మేఢ్రంబు
31	11	చూట్కులు	చూడ్కులు
,,	26	డగు	దగు
32	4	ఎరుగింప	ఎఱీఁగింప
,,	12	లండ్రు	లంఁడ్రు
33	2	మరుడొ	మరుదొ
,,	20	పలకంబులు	ఫలకంబులు
34	4	అలసూటయును	అలయూటయును
,,	19	సర్యశిరములు	సర్పశిరముల
35	2	నొదుట	నుదుట
,,	4	కలము	కముల
,,	12	కటితముల	కటితటముల
,,	18	వెనకరైు	వెనుకరైు
,,	17	నొండొండు	నొండొండు
,,	18	నూర్థ్వ	మూర్థ్వ
36	3	మండలముటండ్రు	మండలములటంఁడ్రు
,,	19	లజముకుళ	జలజముకుళ
37	2	బనరు	ఒనరు
,,	3	నుల్భణమ్ము	నుల్బణమ్ము
,,	6	నెరుగింప	నెఱీఁగింప
,,	9	కరలక్షణముల్	వరలక్షణముల్
,,	19	అటండ్రు	అటంఁడ్రు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
37	19	తిద్వినియోగ	తద్వినియోగ
,,	19	మౌలి	మోలి
,,	21	రఘూద్వృహీ	రఘూద్వహ
38	8	తనయడల్	తనయెడల్
,,	5	అంభుజనాభా	అంబుజనాభా
,,	15	ఈర్ష్యంబు	ఈర్ష్యయు
,,	22	పంబుడగ	డంబుదగ
,,	23	యూర్ద్వంబు	యూర్ధ్వంబు
,,	25	మెదిటి	యెదుటి
39	8	మందు	మంద్రు
,,	10	కందు	కంతు
,,	18	నిహంచితంబు	విహంచితంబు
,,	15	క్రోధాందులును	క్రోధాదులును
,,	23	దువి	దివి
40	4	నదోముఖంబు	నధోముఖంబు
,,	4	గ్గొలటయు	గ్గొలయుట
,,	6	లోలతంబునై	లోలితంబునై
,,	20	రరుడుగ	రరుదుగ
41	8	యటండ్ర	యటంద్రు
,,	18	యధస్థలంబు	యథస్థలంబు
,,	17	కెప్పపాటిదక	ఎప్పపాటిడక
,,	,,	ముందున	ముందువంచిన
42	5	ధాన్య	ధ్యాన
,,	,,	జెన్లు	జెల్లు
43	5	మదజనక	మదనజనక
,,	6	ఆవీఢ	ఆలీఢ
,,	11	ప్రత్యావీఢ	ప్రత్యాలీఢ
,,	12	ఆవీఢము	ఆలీఢము
,,	18	త్యావీఢము	త్యాలీఢము
44	4	జార్య	జార్వ
,,	12	కర్కటముగ	కర్కటకముగ
45	4	ఘట్టున	పట్టున
,,	11	మదఘటిత	సుదఘటిత
,,	18	వ్రేలిటిన	వ్రేలిడిన
46	5	నిత్తశి	నిత్తడి
,,	6	సింహ్వాసనంబున	సింహాసనంబున
,,	15	రేఖందు	రేఖేందు
,,	17	కరుణా	కరుణ
47	8	కరికంబు	కరికరంబు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
47	12	దంబు	డంబు
,,	14	చూపించె	చూపించే
49	10	వెలుప	దెలుప
,,	15	మచ్చావతారంబు	మత్స్యావతారంబు
,,	22	భాణ	బాణ
,,	23	హిడోత్సంగ	హితోత్సంగ
,,	24	కవికి	కలికి
50	10	తాకు	తావ
,,	,,	తొంమ్మిదింట	తొమ్మిదింట
,,	12	వసుమతి	వసుమతీ
,,	16	చెయ్యులు	చెయ్వులు
,,	22	స్పృక్కించి	స్రుక్కించి
51	12	కాస్తుభ	కౌస్తుభ
,,	21	మూడం	మూఁదం
,,	22	దరల	దకారల
53	2	జంద్రుండు	జంద్రుఁడు
,,	4	డత	తత
,,	7	శాస్త్రి	శాస్త్రి
,,	17	లైతనర్చు	లైదనర్చు
54	14	డెస	దెస
,,	,,	తెల్లి	తెల్ల
,,	15	వాడకు	వాదకు
,,	16	దామ	థామ
55	6	వెనయ	లెనయ
,,	11	నఁడ్రు	నంద్రు
,,	12	మైదిలీ	మైథిలీ
,,	18	నందన	నందను
,,	14	ఘోషములను	నాదఘోషములను
,,	,,	నాదంబులిలను	నాదములను
,,	15	దారకసర్వముల	తారకస్వరముల
,,	16	వాదమును	నాదమును
,,	18	తోడ	తోఁ
,,	24	విహాలా	విఘాల
56	1	బండ్రు	బంద్రు
,,	4	సన్నాద	తన్నాద
,,	9	శృతి	శ్రుతి
57	5	నద్భుతగతి	నద్భుతగతి
,,	7	వెడమ	లెడమ
58	8	యుందనంతి	యుందనంత

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
58	6	నిర్మ్రలి	నర్మ్రలి
,,	14	దిశద	విశద
,,	15	నుధీ	సుధీ
,,	29	విలాసమూలే	విలాసముల్
59	6	నవినయ	సువినయ
,,	8	మదమచ్ఛ	మదమత్త
,,	9	దమునులయ్యె	దమనులయ్యె
,,	10	నిరతమునుకార	నిరతముపకార
,,	28	నవిధ	వివిధ
60	8	సిక్ష	శిక్ష
,,	21	యలయకలు	యలయికలు
,,	,,	నలన	కలన
61	6	నగు	దగు
,,	19	నీటియింప	నటియింప
62	1	వాసికుడు	వాంశికుఁడు
,,	10	ముడగ	మలర
,,	18	చెనయ	బెనయ
,,	21	స్రితజాల	శ్రితజాల
,,	22	లెస	వెస
,,	23	వాణే	వాణీ
,,	24	ర్వేణే	ద్వేణీ
,,	24	పురాణే	పురాణీ
63	9	శృతికిన్	శ్రుతికిన్
,,	19	తాత్మ్రమై	తాత్మ్రకమై
,,	17	చతుర్థశ	చతుర్దశ
,,	25	శాఖలను	శాఖలును
,,	25	శాస్త్రిములున్	శాస్త్రిములన్
,,	27	లసప్లలంబులున్	లస్ఫలంబులున్
64	2	తెతివి	తెలివి
66	10	వాశుల	వాసము
67	3	బ్రాంహ్మ్రణుల్	బ్రాహ్మ్రణుల్
,,	7	పేతవర్ణులు	పీతవర్ణులు
,,	8	నిదర్వాణమున	నధర్వాణమున
68	15	ధ్యాయత	శ్యాయత
,,	,,	సద్భుధులు	సద్బుధులు